RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 308 | సోమవారం 09 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## తెలంగాణ రాజ్ భవన్‌లో మంత్రుల ప్రమాణ స్వీకారం

- తెలంగాణ క్యాబినెట్ లో మరో ముగ్గురు నేతలకు చోటు
- కొత్తగా ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం
- కొత్త మంత్రులతో పాటు శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రునాయకన్‌ను కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక



తెలంగాణ క్యాబినెట్ లో మరో ముగ్గురు నేతలకు చోటు దక్కింది. కొత్తగా ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్‌లో నూతన మంత్రులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - మిగతా 2 లో

## నేడు కాళేశ్వరం విచారణకు హరీశ్

- కాళేశ్వరం కమిషన్ ముందు 114 వ్యక్తిగా
- మాజీ మంత్రి హరీశ్ రావు హాజరుకానున్నారు
- కమిషన్ ముందు ఆయన చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి



2లో

## నా స్కూల్ బీజేపీ, కాలేజ్ టీడీపీలో,
# ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద


- సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్య
- హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ 'ఆటో బయోగ్రఫీ' పుస్తకావిష్కరణ
- 'ప్రజలకథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- దత్తాత్రేయ, కిషన్‌రెడ్డితో నాకు సన్నిహిత సంబంధాలున్నాయని వెల్లడి
- దత్తాత్రేయ, గౌలిగూడ గల్లి నుంచి హరియాణా గవర్నర్ వరకు ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు



పదవి ఉన్నా లేకున్నా బండారు దత్తాత్రేయపై ఉన్న గౌరవం ఏ మాత్రం తగ్గదని, పార్టీలకు అతీతంగా అందరూ ఆయన్ను గౌరవిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్?లోని శిల్పకళావేదికలో జరిగిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆటో బయోగ్రఫీ 'ప్రజలకథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదొడుకులు చూసినప్పటికీ దత్తాత్రేయ ఎప్పుడూ వెనకడుగు వేయలేదన్నారు.గౌలిగూడ టు గవర్నర్ వరకు : గౌలిగూడ గల్లి నుంచి హరియాణా గవర్నర్ వరకు ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. - మిగతా 2 లో

# దేశంలో కొవిడ్ కేసులు సంఖ్య @6,000

- కేరళలోనే అత్యధికం!
- దేశవ్యాప్తంగా 6,133 కొవిడ్ యాక్టివ్ కేసులు ఉన్నట్లు
- కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి
- గత 48 గంటల్లోనే 769 కొత్త కేసులు నమోదు
- దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడి
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 81, తెలంగాణలో 10 కొవిడ్ కేసులు నమోదు



దేశంలో కరోనా కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది. గత 48 గంటల్లోనే 769 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 65 మంది మరణించినట్లు ఆదివారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.ఆరోగ్య శాఖ విడదల చేసిన తాజా డేటా ప్రకారం, కేరళలోనే అత్యధికంగా కొవిడ్ కేసులు నమోదవుతున్నాయి. ఆ తర్వాత గుజరాత్?, బంగాల్, దిల్లీలో కేసులు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాక్టివ్? కొవిడ్ కేసుల సంఖ్య 6,133లకు చేరింది. గత 24 గంటల్లోనే కొవిడ్? కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ప్రస్తుతం కేరళలో అత్యధికంగా 1950, గుజరాత్ 822, బంగాల్? 693, దిల్లీ 686, మహారాష్ట్ర 595 కేసులు నమోదయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో 81, తెలంగాణలో 10 కొవిడ్ కేసులు నమోదయ్యాయి.కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో వైద్య సౌకర్యాల తనిఖీ కోసం మాక్? డ్రిల్? - మిగతా 2 లో

# పాస్ వర్డ్‌లు ఇక వద్దు యూజర్లకు గూగుల్ అలర్ట్!



- జీమెయిల్ భద్రతకు పాత పద్ధతులకు స్వస్తి చెప్పాలన్న గూగుల్
- పాస్‌వర్డ్‌లు, టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ బదులు పాస్‌కీలు, సోషల్ సైన్-ఇన్‌లు ఉత్తమం
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పెరుగుతున్న సైబర్ దాడుల నేపథ్యంలో ఈ మార్పు
- పాస్‌కీలు ఫిషింగ్ దాడులను సమర్థంగా అడ్డుకుంటాయని గూగుల్ వెల్లడి
- ఇన్‌స్టాగ్రామ్ అధినేత ఆడమ్ మోసెరీకి కూడా ఫిషింగ్ అనుభవం

## మహిళల వ్యక్తిత్వంపై దాడిని
# ఉపేక్షించేది లేదు

- అమరావతి మహిళలపై వికృత వ్యాఖలను ఖండించిన సీఎం చంద్రబాబు
- మీడియాలో మన తల్లులు, చెల్లెళ్లపై వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమన్న సీఎం
- రాజకీయ, మీడియా ముసుగులో స్త్రీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై అత్యంత కఠిన చర్యలు
- ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి అని, స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది
- 'రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు



మహిళల వ్యక్తిత్వంపై దాడిని ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ, మీడియా ముసుగులో స్త్రీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై అత్యంత కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాజధాని ప్రాంత మహిళలపై వికృత వ్యాఖలను ఆయన ఖండించారు. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి అని, స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనదని తెలిపారు. ఇది మన సంప్రదాయం మన భారతీయ జీవన విధానమని చంద్రబాబు వెల్లడించారు.ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అలాంటి ఏపీలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని తెలిపారు. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టమని వ్యాఖ్యానించారు.'రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాజకీయ, మీడియా ముసుగులో జరుగుతున్న ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నా. తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా - మిగతా 2 లో

# మాకు సంబంధంలేదని తప్పించుకోలేరు



- ఒక టెలివిజన్ ఛానెల్‌లో అమరావతి మహిళలపై వ్యాఖ్యలు
- ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం
- ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర దాగి ఉందని ఆరోపణ
- మహిళలను, బౌద్ధ వారసత్వాన్ని అవమానించడం దారుణమన్న జనసేనాని

## ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల

- ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్
- ఇంజినీరింగ్‌లో 71.65 శాతం,అగ్రి, ఫార్మసీ విభాగాల్లో 89.8 శాతం అర్హత సాధించారు, రెండు విభాగాల్లో కలిపి 75.67శాతం ఉత్తీర్ణత



2లో

## మొదటిపేజీ తరువాయి

# మహిళల వ్యక్తిత్వంపై దాడిని ఉపేక్షించేది లేదు

మొదటిపేజీ తరువాయి

ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని' చంద్రబాబు స్పష్టం చేశారు.గత విధ్వంస ప్రభుత్వంపై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత స్త్రీలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడమని చంద్రబాబు వెల్లడించారు. స్త్రీలను గౌరవించి వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుందని ఎక్స్ వేదికగా చంద్రబాబు ట్వీట్ చేశారు.మహిళలను అవమానించారు : రాజధాని మహిళలపై కృష్ణంరాజు వ్యాఖ్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఖండించారు. ఈ వ్యాఖ్యలతో మహిళలను అవమానించారని చెప్పారు. అమరావతిలో విలసిల్లిన బౌద్ధాన్నీ అవహేళన చేశారన్నారు. అక్కడి ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక సంపదను విస్మరించవద్దని చెప్పారు. రాజధానికి భూములు ఇచ్చిన వారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీలు 14 శాతం బీసీలు ఉన్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు."అమరావతిపై కుట్రలు చేసేవారిపై కఠిన చర్యలు తప్పవు. విశ్లేషకుడి ముసుగులో చేసిన వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృతమైన కుట్ర ఉంది. ఇలాంటి కుట్రలను ప్రజలు, అధికార యంత్రాంగం లోతుగా విశ్లేషించాలి. రాజధానిని, అక్కడి మహిళలను అవమానించేందుకు కుటిల యత్నం." అమరావతి మహిళల్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు చేయడాన్ని మహిళా మంత్రులు ఖండించారు. రాజధాని అమరావతి అంటే వేల మంది రైతుల త్యాగమని మంత్రి అనిత పేర్కొన్నారు. అక్కడి రైతులు 1,630 రోజులు ఆందోళనలు చేశారని గుర్తుచేశారు. ఇందులో 270 మంది చనిపోయారని చెప్పారు. న్యాయస్థానం నుంచి దేవస్థానం పేరుతో తిరుపతికి పాదయాత్ర చేశారని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల పాదయాత్ర సమయంలో అడ్డంకులు సృష్టించిందని విమర్శించారు.



అమరావతిని వేశ్యల రాజధాని అని హీనంగా మాట్లాడుతున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి సంధ్యారాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ సాలూరు పోలీస్‌స్టేషన్‌లో ఆమె కంప్లైంట్ ఇచ్చారు. ప్రజారాజధాని అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పాస్ వర్డ్ లు ఇక వద్దు... యూజర్లకు గూగుల్ అలర్ట్!

ఆన్‌లైన్ భద్రత విషయంలో పాతకాలపు పద్ధతులకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందని టెక్ దిగ్గజం గూగుల్ గట్టిగా చెబుతోంది. ముఖ్యంగా, మనమందరం రోజూ వాడే జీమెయిల్ వంటి కీలక ఖాతాల రక్షణకు పాస్‌వర్డ్‌లు, టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2%ఖీూ%) వంటి వాటికి బదులుగా పాస్‌కీలు, 'సైన్ ఇన్ విత్ గూగుల్' వంటి సోషల్ సైన్-ఇన్‌లను వినియోగించడం అత్యంత ఉత్తమమని గూగుల్ తాజాగా స్పష్టం చేసింది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతితో సైబర్ నేరగాళ్లు మరింత రెచ్చిపోతున్నారని, దీని ఫలితంగా 61 శాతం మంది ఈమెయిల్ యూజర్లు ఏదో ఒక రూపంలో దాడులకు గురవుతున్నారని గూగుల్ ఆందోళన వ్యక్తం చేసింది. "పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవడం, వాటిని సురక్షితంగా నిర్వహించడం చాలా కష్టమైన పని" అని కంపెనీ పేర్కొంది. దీనివల్ల అవి సులభంగా ఫిషింగ్ దాడులకు లక్ష్యమవుతాయని, తరచూ జరిగే డేటా ఉల్లంఘనల ద్వారా బయటకు పొక్కుతాయని హెచ్చరించింది. అందుకే, "మీ ఖాతాను ఆటోమేటిక్‌గా సురక్షితంగా ఉంచే, మోసాల నుండి మిమ్మల్ని కాపాడే ఆధునిక సాధనాలను ఉపయోగించడం చాలా ముఖ్యం" అని గూగుల్ నొక్కి చెప్పింది.

**పాస్‌కీలతో పటిష్ట భద్రత**

పాస్‌కీలు అనేవి మన స్మార్ట్‌ఫోన్ వంటి విశ్వసనీయ పరికరాల ద్వారా బయోమెట్రిక్ (వేలిముద్ర, ముఖ గుర్తింపు) లేదా పిన్/ప్యాటర్న్ లాక్ విధానాలతో పాస్‌వర్డ్‌ల అవసరం లేకుండా లాగిన్ అయ్యే వ్యవస్థ. ఇవి ఫిషింగ్ దాడులను అత్యంత సమర్థవంతంగా అడ్డుకోగలవని గూగుల్ భరోసా ఇస్తోంది. అంటే, ఇకపై క్లిష్టమైన పాస్‌వర్డ్‌లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం గానీ, వాటిని దొంగిలిస్తారన్న భయం గానీ ఉండదు. యువతరం ఇప్పటికే పాస్‌కీలు, సోషల్ సైన్-ఇన్‌ల వైపు మొగ్గుచూపుతుండగా, పాత తరం వారు ఇంకా సంప్రదాయ పద్ధతులనే అనుసరిస్తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, మే 1న ప్రపంచ పాస్‌వర్డ్ దినోత్సవం సందర్భంగా కూడా, "మీరు మీ పాస్‌వర్డ్‌ను గుర్తుంచుకోవడానికి లేదా రీసెట్ చేయడానికి బదులు పాస్‌కీతో సురక్షితంగా సైన్ ఇన్ చేయవచ్చు" అని గూగుల్ తన అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాలో ఉద్ఘాటించింది.ఇటీవలే ఇన్‌స్టాగ్రామ్ అధినేత ఆడమ్ మోసెరీ సైతం తాను ఒక సరికొత్త ఫిషింగ్ దాడి నుంచి తృటిలో తప్పించుకున్నట్లు వెల్లడించడం గూగుల్ హెచ్చరికలకు బలం చేకూరుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, యూజర్లు తమ ఆన్‌లైన్ ఖాతాల భద్రతపై మరింత అప్రమత్తంగా ఉంటూ, పాస్‌కీల వంటి నూతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మాకు సంబంధంలేదని తప్పించుకోలేదు



మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఒక టెలివిజన్ ఛానెల్‌లో విశ్లేషకుడి ముసుగులో ఒక వ్యక్తి చేసిన తీవ్ర వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అమరావతి ప్రాంత మహిళలను, ఈ నేల చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ వారసత్వాన్ని అవమానించేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు."ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దు. ఆ ఛానెల్ కూడా... ఆ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు, అవి సదరు వ్యక్తి అభిప్రాయం, మాకు మహిళలంటే ఎంతో గౌరవం అంటూ తప్పించుకోలేదు. వాటిని ప్రసారం చేయడమే కాదు... చర్చ సందర్భంలో కనీసం ఖండించి, తప్పుబట్టలేదు. అంటే ఆ చర్చ వెనుక... నీచ భాషతో రాజధాని ప్రాంతాన్ని, అక్కడ నివసిస్తున్న మహిళలను, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని, విలసిల్లిన బౌద్ధాన్నీ అవమానించి అవహేళన చేయాలనే కుటిల యత్నం దాగి ఉందనే విషయాన్ని అందరూ గుర్తించాలి" అని స్పష్టం చేశారు.అమరావతిపై నీచ ప్రచారానికి దిగిన వ్యక్తులకు, ముఠాలకు కనీసం ఆ ప్రాంత చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక విశేషాలు కూడా తెలియవు అనిపిస్తోంది. మౌర్యులు, ఇక్ష్వాక రాజుల శాసనాలు లభ్యమయ్యాయి. కాకతీయులు ఈ ప్రాంతంలో శాసనాలు వేయించారు. బౌద్ధం విలసిల్లిన నేల అని చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచనలు చెబుతున్నాయి. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రాంతమిది. మహాయాన బౌద్ధం ముఖ్య సంప్రదాయంగా ఆ ధర్మం విస్తరించింది. ఆ సంప్రదాయంతోపాటు ఇతర సంప్రదాయాలూ ఇక్కడ ఆదరణ పొందాయి. కాబట్టే ఈ ప్రాంతాన్ని బౌద్ధులు పవిత్రంగా భావిస్తారు. నాటి అమరావతి శిల్పకళారీతి.. బౌద్ధం విస్తరించిన శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాల్లో అదరణ పొందింది. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంపై నీచ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు- ఆ ధర్మాలను విశ్వసించేవారి గురించి ఎప్పుడైనా ఆలోచించారా?రాజధానిపై గత పాలకుడు, ఆయన సహచరులు కుత్సితమైన వ్యాఖ్యలు చేస్తూ అమరావతి ప్రతిష్ఠను దిగజార్చాలని చూశారు. రాజధానిని శ్మశానంతో పోల్చారు. కుల ముద్ర వేశారు. భూములు ఇచ్చిన రైతులు దీక్షలు చేస్తే తమ రాజకీయ బలంతో అణచివేసే ప్రయత్నం చేసి కేసులుపెట్టి వేధించారు. రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులు ఉన్నారు. తాము భూములు ఇచ్చాము, రాజధాని ఇక్కడే ఉండాలని దీక్షలు చేసిన సదరు సామాజిక వర్గంవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి ఇక్కట్ల పాల్జేసింది గత ప్రభుత్వం. 14 శాతం బీసీ రైతులు, 20 శాతం రెడ్డి సామాజిక వర్గం, 18 శాతం కమ్మ, 9 శాతం కాపు, 3 శాతం ముస్లిం రైతులు భూములు ఇచ్చారు.టీవీ ఛానెల్ ద్వారా రాజధాని ప్రాంత మహిళలపై నీచ వ్యాఖ్యలు చేయించారు. అంటే అక్కడ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సామాజిక వర్గాల మహిళలందరినీ అవమానించడమే కదా? అమరావతి ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను అవహేళన చేయడమే కదా?ఈ ప్రాంతంపై కక్షపూరితంగా, ప్రజా రాజధానిగా అభివృద్ధి చేస్తున్న ప్రాంతంపై చెడు ముద్ర వేయడమే ఆ ముఠా దురుద్దేశంగా కనిపిస్తోంది. ఈ విధంగా కుట్రలు చేసి దుష్ప్రచారం చేసిన వ్యక్తులపైనా, వారి వెనుక ఉన్నవారిపైనా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. నీచ వ్యాఖ్యలు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలకు పోలీసులు ముందుకు వెళతారు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ రాజ్ భవన్‌లో మంత్రుల ప్రమాణ స్వీకారం



ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం చేసిన వారిలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉన్నారు. తాజా విస్తరణలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మాత్రమే అవకాశం కల్పించింది. కాగా, ఈసారి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు చోటు దక్కుతుందని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతానికి ఎస్సీ, బీసీలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అధిష్టానం సూచించినట్లు తెలిసింది. కొత్త మంత్రులతో పాటు శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా రామచంద్రునాయకన్ ను కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది.

# ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి

ఏపీ ఈఏపీసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. మొత్తం రెండు విభాగాల్లో కలిపి 75.67శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వివరించారు. ఇంజినీరింగ్‌లో 71.65 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. అగ్రి, ఫార్మసీ విభాగాల్లో 89.8 శాతం అర్హత సాధించినట్లు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులందరికీ లోకేశ్ అభినందనలు తెలియజేశారు.ఇందుకు సంబంధించిన వివరాలను జేఎన్టీయూ-కాకినాడ వీసీ ఆచార్య సీఎస్ఆర్‌కే ప్రసాద్ వెల్లడించారు. ఈ పరీక్షల్లో 75.67శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు సీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా, హైదరాబాద్‌లో మొత్తంగా 145 కేంద్రాలలో నిర్వహించిన ఈ ఎగ్జామ్?కు 3,62,448మంది దరఖాస్తు



చేసుకున్నారని చెప్పారు. 3,40,300 మంది దీనికి హాజరైనట్లు పేర్కొన్నారు. వీరిలో 2,57,509మంది (75.67 శాతం ఉత్తీర్ణత) అర్హత సాధించారని సీఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు.మే 19 నుంచి 20వరకు అగ్రికల్చర్, ఫార్మా విభాగానికి నాలుగు సెషన్లలో పరీక్ష నిర్వహించామని సీఎస్ఆర్‌కే ప్రసాద్ చెప్పారు. ఇందుకు 75,460మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. వీరిలో 67,761మంది (89.80శాతం) ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే, మే 21 నుంచి 27 వరకు ఇంజినీరింగ్ విభాగానికి 10 సెషన్లలో జరిగిన పరీక్షకు 2,64,840మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 1,89,748మంది (71.65శాతం) అర్హత సాధించినట్లు ఆయన వివరించారు.చేసుకోవచ్చని సీఎస్ఆర్?కే ప్రసాద్ పేర్కొన్నారు. పరీక్షలు నిర్వహించిన స్వల్ప వ్యవధిలోనే ఫలితాలు విడుదల చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు కాళేశ్వరం విచారణకు హరీశ్




కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా ఆ నాటి నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీశ్‌రావు విచారణకు హాజరుకానున్నారు. కమిషన్ కార్యాలయం బీఆర్‌కేఆర్ భవన్‌లో జరిగే విచారణకు హాజరవుతారు. కాళేశ్వరం కమిషన్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ విచారణలో భాగంగా ప్రాజెక్టు బ్యారేజీలో నిర్ణయించడంలో కీలక వ్యక్తిగా హరీశ్‌రావు నీటిపారుదల శాఖను నిర్వహించారు. కమిషన్ ముందు ఆయన చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. హరీశ్ రావు కూడా సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించానని చెపుతారా లేక, అన్నింటికి క్యాబినెట్, నిపుణుల కమిటీ ఆమోదం ఉందని చెబుతారా అనేది ఆసక్తి నెలకొంది. కాళేశ్వరం కమిషన్ ముందు 114 వ్యక్తిగా మాజీ మంత్రి హరీశ్ రావు హాజరుకానున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను అక్కడ నిర్మించాలని నిర్ణయించింది ఏవరు.. అక్కడే ఎందుకు నిర్మించారు.క్యాబినెట్ ఆమోదం ఉందా తదితర అంశాలను ప్రశ్నలు అడిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరో వైపు హరీశ్ రావు విచారణకు తన అనుచరులతో కలిసి భారీ కాన్వాయ్?తో రానున్నట్లుగా పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే మాజీ మంత్రి ఈటల రాజేందర్? విచారణ పూర్తి అయింది. ఈనెల 11న కేసీఆర్ విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటిసులు జారీ చేసింది.

# దేశంలో కొవిడ్ కేసులు సంఖ్య 6,000

మొదటిపేజీ తరువాయి

నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకు సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా ఆక్సిజన్?, ఐసోలేషన్? వార్డులు, వెంటిలేటర్లు, అత్యవసర వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించింది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై అంచనా వేసేందుకు జూన్? 2,3 తేదీల్లో హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీతా శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కొవిడ్? కేసులు పెరుగుతున్న కారణంగా పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని డైరెక్టర్? జనరల్? ఆఫ్? హెల్త్? సర్వీసెస్ డాక్టర్? సునీత శర్మ పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ సెల్, అత్యవసర నిర్వహణ ప్రతిస్పందన సెల్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ , ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ , దిల్లోలోని కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులు, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆ సమయంలో పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చర్యలను తీసుకుంటున్నమని వారు పేర్కొన్నారు.



# స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీలో, ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద

మొదటిపేజీ తరువాయి

సాధారణ ప్రజలతో ఆయనకు మంచి అనుబంధం ఉందని అన్నారు. పేదలు చేసుకునే చిన్న చిన్న వేడుకల్లో ఆయన భాగం అయ్యేవారని గుర్తుచేశారు. దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి కుటుంబాలతో తనకు చాలా సన్నిహిత సంబంధాలున్నాయని వివరించారు. 'నా స్కూల్ చదువు బీజేపీలో, కాలేజీ చదువు టీడీపీలో ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా అని ఇటీవల ప్రధానికి చెప్పాను' అని రేవంత్ వివరించారు. తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను ఎప్పుడు దాచుకోలేదన్నారు. మంత్రివర్గ విస్తరణ ఉన్నప్పటికీ ఆ కార్యక్రమం అవ్వగానే దత్తాత్రేయ కోసం ఇక్కడికి వచ్చానన్నారు. ఆయన అజాత శత్రువు అని కొనియాడారు.మా నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంది : జాతీయ రాజకీయాల్లో వాజ్‌పేయికి ఉన్న గౌరవం రాష్ట్రస్థాయిలో దత్తాత్రేయకు ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అని అభివర్ణించారు. ఆయన శైలి, విధానాల నుంచి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారు నేర్చుకోవాలని సూచించారు. జంటనగరాల్లో కష్టం వస్తే ప్రజలకు గుర్తుకు వచ్చే నాయకులు పీజేఆర్, దత్తాత్రేయ అని రేవంత్ రెడ్డి అన్నారు. తిరుపతి దర్శనాలు, రైల్వే రిజర్వేషన్ కోసం తమకు సిఫార్సు లేఖలు ఇచ్చేవారన్నారు. తమ నిర్ణయాల్లో వారి స్ఫూర్తి ఉంటుందని అన్నారు.మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చు : పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పలు రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు, తెలంగాణ మంత్రులు పాల్గొన్నారు. దీంతో కార్యక్రమానికి హాజరైన అతిథులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఛలోక్తి విసిరారు. ఈ వేదిక గవర్నర్‌ల పరేడ్‌లా ఉందన్నారు. కాంగ్రెస్‌లో ఉన్న మంత్రివర్గం మొత్తం ఈ వేదికపైనే ఉందని, తాను మంత్రివర్గ సమావేశం ఇక్కడే పెట్టుకోవచ్చని సీఎం సరదాగా వ్యాఖ్యానించారు.



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
సోమవారం 09-06 - 2025

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి





**నర్సంపేట తెలంగాణ సేన :** ఖానాపురం మండలం మనుబోతులగడ్డ, బండమీది మామిడి తండా,కొత్తూరు, రంగాపురం,మంగళ వారి పేట గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనాథలు, నిరాశ్రయుల కోసం 278వ అన్నదాన కార్యక్రమము



**హైదరాబాద్, తెలంగాణ సేన:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో వాహనంలో సంచరిస్తూ రోడ్ల పక్కన ఫుట్పాత్ల మీద ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి 278వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, సేవసభ్యులు అఖిల్, హరీష్ కుమార్, శుభం తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 08 :** ఈరోజు కమలాపూర్ మండలం కొత్తపల్లి, వంగపల్లి ,గూడూర్ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ,వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ ,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి ,మార్కెట్ డైరెక్టర్ ఒరుసు తిరుపతి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు .గత పది సంవత్సరాలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో చూసిన ఇందిరమ్మ ఇండ్లు, మళ్లీ రేవంత్ రెడ్డి గారి పాలనలో చూస్తున్నామని లబ్ధిదారులు పండుగ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ఏళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు మొగిలయ్య, కొండ తిరుపతి, కొండపాక మనీష్ ,అబ్బరవేణి అనిల్ కుమార్, భాష బోయిన రమేష్, డాక్టర్ తాటికంటి రమేష్, మాటూరి ఎల్లమ్మ, పాకరాజు, గాలిబు నవీన్ ,గాలిబు శంకరు ,శివానందం తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జిలకు పౌర సన్మానం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 08 :** పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మ్యాకం రమ్య, బత్తుల మానస ఈ ఇద్దరు ఇటీవల సివిల్ జడ్జిలుగా నియమితులై న సందర్భాన్ని పురస్కరించుకొని చెల్పూర్ పద్మశాలి సంఘం గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు మార్త రవీందర్, గుండెటి మహదేవ్‌ల ఆధ్వర్యంలో చెల్పూర్ గ్రామ పద్మశాలి కుల బాంధవులు అందరూ కలిసి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన పద్మశాలి ఆడపడుచులైనటువంటి మ్యాకం రమ్య, బత్తుల మానస గార్లను శాలువాలతో సత్కరించి మెమెంటో బహుకరించి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఆడెపు సమ్మయ్య గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు పెండేమ్ సర్వేశ్వర్ ,,రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, బొబ్బల సదాశివరెడ్డి (సిటిఓ), చెల్పూర్ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పూజారి బస్మంగీ శంకరయ్య , రాజగోపాల్, ఉమేష్, లింగమూర్తి మరియు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు

## ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు, లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేయాలని లయన్స్ క్లబ్ సభ్యులకు సూచించి,లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సాధారణ సమావేశం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారామ్, మాజీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, లయన్ పరమేశ్వర చారి,లయన్ సంజయ్ గుప్తా,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ,డాక్టర్ కుమార స్వామి, టీచర్ సంతోష్, లాయర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు






**కొత్తగూడ తెలంగాణ సేన :** మంత్రివర్యులు సీతక్క అదేశం తో గంగారం మండలం పూనుగొండ్ల గ్రామపంచాయతి లోని రామారం గ్రామంలో ఈక సతీష్ కు ఇందిరమ్మ ఇండ్ల పత్రాన్ని అందజేస్తున్నా గంగారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, మాజీ సర్పంచు సారలక్ష్మి కాంతారావు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును అందజేసిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయుకులు

### మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు



**కొత్తగూడ తెలంగాణ సేన :** ఆదివారం రోజున గంగారం మండలం మహాదేవునిగూడెం గ్రామానికి చెందిన కుంజా రవీందర్ తండ్రి లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స తీసుకొన్నారు మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి 75000/- డెబ్బయిఐదు వేయులు రూపాయలు చెక్కులు రాగా గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సువర్ణపాక సరోజన జగ్గారావు లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిది లబ్ధిదారునికి మంచి జరగాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మర్రిగూడెం మాజీ సర్పంచు మద్దెల సాంబయ్య, ఉపసర్పంచు కుంజా పుష్పలత భద్రయ్య, వార్డు మెడ సారయ్య, బొల్లెపల్లి లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అపూర్వ సంగమం అపురూపం

నాటి కాల తీపి గుర్తులను నెమరు వేసుకున్న

సమాజ చైతన్య దీపిక లు

1987-88 పూర్వ విద్యార్థుల

ఆత్మీయ సమ్మేళనం....

విద్య బుద్ధులు నేర్పిన గురువులకు

ఘన సన్మానం.

37 సంవత్సరాల క్రితం స్మృతులను

జ్ఞాపకాలను తలచుకొంటూ

పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోలు ప్రధానం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 8 :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, అపూర్వ సంగమం అపురూపం 37 సంవత్సరాల కాల గమనం లో ఒక వేదిక మీదికి రావడం సమాజ చైతన్య దీపిక లు గా వెలుగొందుతున్న సమయం. యాదగిరిగుట్ట పట్టణంలో జెడ్ పి హెచ్ ఎస్ లో 1987-88 పదో వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బోమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఇదే బ్యాచ్ కు చెందిన గుండు ముత్తయ్య గౌడ్ అధ్యక్షతన ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమాన్ని మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ చీర శ్రీశైలం నేతృత్వంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 37 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారు చదువుకునే రోజులలో గడిపిన రోజులను గుర్తు చేసుకుని నెమరు వేసుకోవడం జరిగింది. ఒకరి నొకరు ఆప్యాయతల మధ్య పరిచయం చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు. 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోళ్లను అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా ఆ గ్రామ విద్యార్థినిలు భరతనాట్యం , కూచి పూడి , కథకళి వంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను ఆకర్షించాయన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంద రు వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా సాయంత్రం వరకు కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈవో జీ రఘు , ఎల్ఐసి ఏజెంట్ ఆర్ వెంకటయ్య , కోట చంద్రమౌళి (సీఎం) , సత్తిరెడ్డి , కూడా అంతే అవసరం శశినాద్ , ఆర్ శ్రీనివాస్ , షిక్కా గణేష్ , పూర్వ విద్యార్థినిలు నీలిమ (యుఎస్ఐ) , ఉమా కాత్యాయని , శ్రీలత , రాధిక , వసుధ , గురువులు విద్యావతి అండాలు తదితరులు పాల్గొనడం జరిగింది..

# పహల్గాంపై పార్లమెంటు సమావేశం నిర్వహించాలి

మావోయిస్టులతో చర్చలు జరపాలి

రాష్ట్రంలో ప్రజాసమస్యలపై పోరాటం తప్పదు

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య




**నర్సంపేట తెలంగాణ సేన :** భారత్, పాక్‌లకు వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకుంటామని చెప్పి కాల్పుల విరమణకు ఒప్పించినట్టు అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేసిన ప్రకటనపై ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు, నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు 3వరోజు సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ. ట్రంప్ జోక్యంతో కాల్పుల విరమణ జరగడంపై దేశప్రజలు అవమానంగా భావిస్తున్నారన్నారు. ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని మోడీ ఖండించకపోవడం సందేహాలకు తావిస్తోందని తెలిపారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి విషయంలో రాజకీయాలకతీతంగా అన్నిపార్టీలు, ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో మద్దతునిచ్చాయని గుర్తు చేశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిపై కేంద్రం విదేశాల్లో ప్రచారం చేస్తున్నదనీ, పార్లమెంటుకు మాత్రం చెప్పడం లేదని విమర్శించారు. ఈ సంఘటనపై ప్రధాని పార్లమెంటు సమావేశం నిర్వహించి ఎంపీల అభిప్రాయాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను ఒక్కరినీ కూడా అరెస్ట్ చేయకపోవడం సందేహాలకు తావిస్తోందని అన్నారు. ప్రపంచంలోనే భారత్ నాల్గవ అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రధాని మోడీ నిటి ఆయోగ్ సమావేశంలో చెప్పడాన్ని తప్పుపట్టారు. ఒక శాతం ఉన్న కార్పొరేట్లు 40శాతం సంపదను కలిగి ఉన్నారని, 50 శాతం పైగా ఉన్న పేదల చేతిలో కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉందని అన్నారు. దేశంలో 42 శాతం మంది ప్రజలు ఉండటానికి కనీస సౌకర్యాలు లేకుండా బతుకుతున్నారని తెలిపారు. 30శాతం మంది ప్రజలకు పౌష్టికాహార లోపముందని వివరించారు. నెలకు రూ.26 వేల కనీస వేతనమివ్వాలని కార్మికులు పోరాటం చేస్తున్నారన్నారు. ఆకలి సూచికలో భారత్‌ది 111వ స్థానమని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని వామపక్షాలు, మేధావులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేసినా కొనసాగించడం దారుణమన్నారు. కాల్పుల విరమణకు సిద్ధమని, శాంతి చర్చలకు ఒప్పుకుంటున్నట్టు మావోయిస్టులు ప్రకటించినా కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం పట్ల తీవ్రంగా స్పందించారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా 2026 మార్చిలోపు మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి కేశవరావు, భూమిక తదితరులను హతమార్చి శవాలను సైతం బంధువులకు ఇవ్వకుండా కేంద్ర బలగాలు శవాలతో రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. 500 మందిని చంపేశారని, అందులో అత్యధికంగా ఆదివాసీ మహిళలే ఉన్నారని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చాల్సిందేనని, లేదంటే గుణపాఠం తప్పదని జాన్‌వెస్లీ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి డబ్బులు లేవని, ఏం చేయాలని మాట్లాడటం సరైంది కాదని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హామీలిచ్చి నెరవేర్చకుంటేనే ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు. పేదలు వేసుకున్న గుడిసెల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మించి వారికే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేని వాళ్లున్నారన్నారు. నివాసస్థలాల కోసం గుడిసెలు వేసుకున్న పేదలను ఖాళీ చేయిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరాటం చేస్తోందని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, కొరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, ఆరూరి కుమార్ హన్మకొండ శ్రీధర్, ఎండీ బషీర్, బొల్ల సాంబయ్య, వి దుర్గయ్య, యార ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారుద.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

దళారుల మాటలు నమ్మి లబ్ధిదారులు

మోసపోవద్దు

లబ్ధిదారుల వద్ద ఇండ్ల కోసం డబ్బులు

వసూలు చేస్తే కఠిన చర్యలు

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్

పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 08:** జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఏనామిది ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామానికి చెందిన కోల వెంకటేష్ కోల రవి కాంత్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆదివారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ముగ్గ పోసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఫస్ట్ విడతలో రానివారు ఎవరు కూడా అధర్య పడవద్దని ఫస్ట్ విడతలో రాణి వారికి సెకండ్ విడతలో అవకాశం ఉంటదని సెకండ్ విడ్తలో రానివారికి మూడో విడతలో అవకాశం ఉంటుందని ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇండ్ల ఇచ్చే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ గా కొనసాగుతుందని రెండో విడత మూడో విడతల్లో జమ్మికుంట మండలానికి మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించేందుకు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకంగా జరుగుతుందని లబ్ధిదారులు ఎవరు కూడా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోద్దని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని దళారులు తమ పద్ధతిని మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర కుమార్ గ్రామ ఉపసర్పంచ్ కటకం ప్రదీప్ శ్రీపతి రాములు బాసాని సదానందం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్,క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వం కలిగిస్తాయి

- మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ సంగాపూర్ రోడ్డులో ఐఓసీ గ్రౌండ్ పక్కన గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ అండ్ కోచింగ్ సెంటర్ ను ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం కలిగిస్తాయని, గజ్వేల్ లో చక్కటి బాక్స్ క్రికెట్ మినీ స్టేడియం ప్రారంభించిన నిర్వాహకులను అభినందించారు, విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ హిట్టర్ జోన్ నిర్వహకులైన నవీన్, వినయ్, ఎం ఎస్ యాదవ్, సాయి ప్రకాష్, లను అభినందించి గజ్వేల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు చక్కటి అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, వంటేరు కొండల్ రెడ్డి,నాగరాజు నేత, జంగం రమేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఇక్బాల్,సురేష్, అజ్గర్, సబ్బని నరేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 08:** హుజరాబాద్ పట్టణంలోని కాకతీయ కాలనీలో ఆర్‌యస్‌యస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెవంగ మనోహర్ రెడ్డి సతీమణి సుగుణ పరమపదించారని తెలిసి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి .ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణుబిజెపి సీనియర్ నాయకులు యాంసాని శశిధర్ తిప్పబత్తిని రాజు సబ్బని రమేష్ బోరగాల సారయ్య కొలిపాక వెంకటేష్ కొడిమ్యాల పవన్ కుమార్ క్యా ష వెంకటేష్ కుసుమ సమ్మయ్య గుర్రం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ కొట్టి ఆవు మృతి



**తనూర్/జూన్ 08/తెలంగాణ సేన న్యూస్ :** విద్యుత్ షాక్ కొట్టి ఆవు మృతిచెందిన ఘటన కోలూర్ గ్రామంలో జరిగింది, ఖండు గంగారాం బండారే కు చెందిన ఆవు మేసుకుంటూ స్తాంబం వద్దకు వెళ్లగా అర్తింగ్ తీగ షాట్ దిగి కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది,తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని బాధిత రైతు కోరాడు.

# ఘనంగా తంగేళ్లపల్లి జన్మదిన వేడుకలు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 8** : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రణాళిక బోర్డు మాజీ సభ్యులు, తంగేళ్లపల్లి రవికుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం భువనగిరి పట్టణంలో ఆయన స్వగృహంలో పార్టీ వర్గాలు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి ఆదర్శ రైతుల మండల అధ్యక్షుడు ములుగు లక్ష్మయ్య ,చందుపట్ల పాల సంఘం మాజీ చైర్మన్ దంతరి నాగభూషణ్ గౌడ్, దళిత సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడి బస్సు భద్రమేనా !?

### రోడ్లపై కాలం చెల్లిన బస్సులు
### ఫిట్‌గా లేకున్నా ఫిట్నెస్ సర్టిఫికెట్స్ జారీ
### ఆర్టీఏ కార్యాలయం రాకున్నా అనుమతులు
### మామూళ్ల మత్తులో అధికారులు

**నిర్మల్ /జూన్ 08/తెలంగాణ సేన న్యూస్ :** జూన్ 12వ తేది నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. నెల రోజులుగా షెడ్ లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు బస్సులు రోడ్డెక్కేందుకు సిద్ధమవుతున్నాయి. నిర్మల్ జిల్లాలో ప్రైవేటు పాఠశాలలకు చెందిన 200 పైగా బస్సులు ఉన్నాయి. వీటి ఫిట్నెస్ గడువు ఈ నెల 15తో ముగిసిందని తెలుస్తుంది. ఈ వార్షిక సంవత్సరం రోడ్డెక్కాలంటే ఆర్టీఏ కార్యాలయంలో ఫిటెనెస్ సర్టిఫికేట్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడు తీసుకోనున్న ఫిట్నెస్ సర్టిఫికేట్ 2025 మే 15 వరకు ఉంటుంది. ప్రతి బస్సు ఆర్టీఏ కార్యాలయానికి తీసుకు రావాల్సి ఉంటుంది. ఆర్టీఏ అధికారులు బస్సుల ఫిట్నెస్ పరిశీలించి సర్టిఫికేట్స్ జారీ చేయడం నిబంధన. మరో పదిహేను రోజుల్లో రోడ్డెక్కనున్న ప్రతి బస్సుకు ఫిట్నెస్ జారీ చేసి ఉంటుంది. బస్సులు ఎంత ఫిట్ గా ఉన్నాయో తెలియదు కాని సర్టిఫికెట్స్ జారీ పేరిట అధికారులు భారీగానే ముడుపులు దండుకుంటున్నారనే ఆరోపణఉన్నాయి. అధికారులు ధన దాహంతో కాలం చెల్లిన బస్సులు రోడ్డెక్కుతూ ప్రమాదాలకు గురవుతున్నా యనే విమర్శలున్నాయి.

**నిబంధనలు పాటించాలి..!**

పాఠశాలల బస్సుల్లో ఆర్టీఏ నిబంధనల మేరకు పలు సౌకర్యాలు కల్పించాలి. బస్సు నడిపే డ్రైవర్ 50యేళ్ల వయస్సు దాటరాదు. ప్రమాదాలు జరిగినప్పుడు తఫిట్నెస్ కోసం వచ్చిన బస్సుజి ప్పించుకునేందుకు ఎమర్జెన్సీ డోర్ ఉండాలి. బస్సులోప్రయాణించే పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స అందించేందుకు మెడికల్ కిట్ ఉండాలి. ఫైర్ సెఫ్టీ కిట్, హ్యాండ్ బ్రేక్, డ్రైవర్ డీటెయిల్స్ తప్పనిస వ్యక్తుజి రిగ్గా బస్సులో ఉండాలి. బస్సు 15 యేళ్ల సర్వీసు కలిగిఉండాలి. 15 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వాహనాని కి మరొక సంవత్సరం రోడ్లపైన తిరిగే అవకాశం కల్పిస్తారు. అదనంగా ఇచ్చే ఒక సంవత్సరం సైతం ఆర్టీఏ అధికారులు ధ్రువీకరిస్తేనే రోడ్డెక్కాల్సి ఉంటుంది. 16 యేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వాహనాలు రోడ్డెక్కే అవకాశం ఉండదు. ఆ వాహనాన్ని స్క్రాబు విక్రయించాల్సి ఉంటుంది. ప్రతి స్కూల్ బస్సు 30కిలో మీటర్ల పరిధి లో మాత్రమే తిరుగాల్సి ఉంటుంది. దీనికి ప్రతి ఐదేళ్ల కోసారి 3400రూపాయలు చెల్లించి పర్మిట్ తీసుకోవాల్సిఉంది. ఈ నిబంధనలు పాటించే స్కూల్ బస్సులు మాత్రమే రోడ్లపైన తిరగాలి.

**ఫిట్ లేకున్నా సర్టిఫికేట్**


ఫిట్ గా లేకున్నా ఫిట్నెస్ సర్టిఫికేట్స్ ఇస్తున్నారనే అపవాదు ఆర్టీఏ అధికారులపై ఉంది. నగరంలో పలు కార్పొరేట్ పాఠశాలలకు పదుల సంఖ్యలో బస్సులు ఉన్నాయి. డ్రైవర్స్‌ను పెట్టుకుని నడిపిస్తుంటారు. కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలలో పలుకుబడి ఉన్న లే ఎక్కువగా ఉన్నారు. కార్పొరేట్ పాఠశాలల బస్సులు ఆర్టీఏ కార్యాలయం రాకుండానే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇస్తున్నారని ఆర్టీవో అధికారులపై ఆరోపణ లేకపోలేదు.

# పోడు భూములపై కేంద్ర కుట్రలను ప్రజలు ఐక్యంగా ఎదుర్కోనాలి

### సిపిఎం రాష్ట్ర నేతలు

**నిర్మల్ /జూన్ 08/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పోడు భూములను అటవీ భూములుగా మార్చే కేంద్ర ప్రభుత్వ కుట్రలను ప్రజలు, రైతాంగం ఐక్యంగా ఎదుర్కొని తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆడివయ్య, ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశం ఆదివారం రోజున ఇంద్రనగర్ లోని పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ దుర్గం నూతన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఆడివయ్య, ఉడుత రవీందర్ మాట్లాడుతూ ఖానాపూర్ ప్రాంతాన్ని కొత్తగా టైగర్ జోన్గా ప్రకటించడం అన్యాయం అని విమర్శించారు. ఈ ప్రకటనతో జిల్లా అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల పథకాలు, రోడ్లు, మంచినీటి బోర్లు, త్రీఫేస్ విద్యుత్ సరఫరా, అంగన్వాడీ, పాఠశాల భవనాల నిర్మాణాలు స్తంభించాయన్నారు. ఇటీవల పట్టాలు ఉన్న భూముల్లో కూడా రైతులకు వ్యవసాయం చేసేందుకు అడ్డంకులు పెడుతున్నారని, 1950కి ముందు మ్యాప్ లను ఆధారంగా చూపి భూములను ఖాళీ చేయించేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గిరిజనులు, గిరిజనేతర ప్రజలను ఊర్ల నుంచి తరిమివేయడమే ఈ కుట్రల వెనుక ఉద్దేశమని అన్నారు. కేంద్రం చేస్తున్న ఈ చర్యలకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మౌనం వహించకుండా ఉద్యమానికి ముందుకు రావాలని సూచించారు. పాత టైగర్ జోన్ను విస్తరింపజేసి కొత్త ప్రాంతాల్లో ప్రవేశపెట్టే ప్రయత్నాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ప్రకటించారు. ఈ నేపథ్యాన్ని ఉపయోగించి అటవీ భూములు, ఖనిజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీలు పులులతో సహజీవనం చేసిన వారేనని గుర్తుచేస్తూ, ఇప్పుడు పులుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు హరివేయడాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యపర్చుకుని విస్తృత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొమ్మెన.సురేష్,జిల్లా కమిటీ సభ్యులు తొడసం.శంబు,ఫసి ఉద్దీన్,అవర్గ ముత్యం,నాగేల్లి నర్సయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వినూత్న ప్రయోగం
# పరీక్ష పత్రాల మూల్యాంకనంలో ఏఐ వినియోగం..!



పరీక్షల్లో తెల్ల కాగితాన్ని నల్లగా చేస్తే చాటు, ఏదో ఒకటి రాస్తే మార్కులు వేసేస్తారనే విద్యార్థుల ధీమాకు ఇకపై చెక్ పడనుంది. తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సమాధాన పత్రాలను వేగంగా మూల్యాంకనం చేయడానికి సరికొత్త సాంకేతికతను ప్రవేశపెడుతుందని ఆ రాష్ట్ర ఆర్థిక మరియు మానవ వనరుల నిర్వహణ మంత్రి పళనివేల్ త్యాగ రాజన్ ప్రకటించారు.పరీక్షలు పేపర్ ఆధారిత మోడ్ నుండి కంప్యూటర్ ఆధారిత టెస్ట్ మోడ్‌కి కూడా మారనున్నట్లు ఆయన వెల్లడించారు.తో మూల్యాంకన ప్రక్రియమూల్యాంకన ప్రక్రియలో మరింత పారదర్శకత మరియు సామర్థ్యాన్ని నిర్ధారించడానికి మరియు ఫలితాలను త్వరగా ప్రచురించడానికి కృత్రిమ మేధస్సు ఉపయోగించబడుతుంది. ప్రతి సంవత్సరం వివిధ పోస్టుల కోసం పరీక్షలకు సుమారు 40 లక్షల మంది అభ్యర్థులు హాజరవుతారు. ఈ అభ్యర్థుల మూల్యాంకన ప్రక్రియకు భారీ మౌలిక సదుపాయాలు మరియు మానవ వనరులు అవసరం కాబట్టి ఫలితాలు ఆలస్యమవుతున్నాయి.సమాధానాలను దిద్దేందుకు స్కాన్ చేసిన కాపీని ఏఐకి అనుసంధానిస్తున్నారు. ఆ కాపీని ఏఐ పరిశీలించి తప్పుదు, తిరగరాసిన విషయాల్ని పట్టేస్తుంది. వెంటనే సంబంధిత ప్రొఫెసర్‌ను అలర్ట్ చేస్తుంది. ప్రస్తుతానికి మూల్యాంకనంలో ఏఐకి పూర్తి స్వేచ్ఛను ఇవ్వట్లేదు. ప్రొఫెసర్లకు సహాయంగా ఉండే ఒక టూల్‌గానే వాడనున్నారు. భవిష్యత్‌లో దీని సామర్థ్యాన్ని క్రమంగా పెంచి మూల్యాంకనంలో కీలకంగా ఉపయోగించాలనేది తమ లక్ష్యం అని ఆ రాష్ట్ర ప్రణాళికా కమిషన్ కార్యదర్శి ఎస్.సుధ వెల్లడించారు. వినూత్న ప్రయోగం.. పరీక్ష పత్రాల మూల్యాంకనంలో ఏఐ వినియోగం..!ఏఐతో మూల్యాంకన ప్రయోగాల కోసం 4 యూనివర్సిటీలను ఎంపిక చేశారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. సమాధాన పత్రాల్ని ఆయా వర్సిటీల్లో బోధకులే మూల్యాంకనం చేస్తున్నారు. దానికి ముందు అవే సమాధాన పత్రాల్ని ఏఐతోనూ మూల్యాంకనం చేయిస్తున్నారు. రెండు విధానాల్లో మూల్యాంకనం తీరును, మార్కులు వేయడంలో వైరుధ్యాలు, ఏఐ పనితీరును ప్రొఫెసర్లు, అధికారులు గమనిస్తున్నారు. దీని కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. వచ్చిన ఫలితాలకు అనుగుణంగా ప్రశ్నపత్రాల్ని అనుసంధానించటంతో పాటు విషయ పరిజ్ఞానానికి సంబంధించిన నియమ నిబంధనలను తయారు చేస్తున్నారు. ఇప్పటి వరకు వచ్చిన ఫలితాలపై నివేదికలను అధికారులు ప్రభుత్వానికి అందజేశారు.

# ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి మరో సూచన విమర్శలు మళ్లీ షురూ!



ఇంటర్నెట్ డెస్క్: ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నారాయణ మూర్తిపై మరోసారి నెట్టింట విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిల్లల పెంపకంపై ఆయన చేసిన సూచనలతో జనాలు విభేదిస్తున్నారు బెంగళూరులో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో నారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల పెంపకంపై పలు సూచనలు చేశారు. పిల్లలకు చదువుకునేందుకు అనువైన క్రమశిక్షణాపూర్వక వాతావరణాన్ని ఇంట్లో నెలకొల్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులదని ఆయన అన్నారు. పిల్లలకు చదువుపై శ్రద్ధ పెట్టాలని చెబుతూ తల్లిదండ్రులు సినిమాలు చూస్తే ఫలితం ఉండదని అన్నారు. తనూ, సుధామూర్తి ప్రతి రోజూ పిల్లలతో కలిసి మూడున్నర గంటల పాటు పుస్తక పఠనంలో గడిపేవారమని అన్నారు. క్రమశిక్షణాపూర్వక వాతావరణం నెలకొల్పడంలో భాగంగా ఇలా చేసేవారమని తెలిపారు. "నేను టీవీ చూస్తూ పిల్లలకు చదువుకోమని చెప్పడం ఏంటని సుధా మూర్తి అనేది. కాబట్టి, తానూ టీవీ త్యాగం చేస్తానని చెప్పేది" అని ఆయన వివరించారు.

**నేటి తరం చిన్నారులు ఎలా ఉన్నారో తెలుసా?**
**వీడియో చూస్తే షాక్ పక్కా!**

ఈ వ్యాఖ్యలు యథావిధిగా వైరల్ కాగా జనాలు మళ్లీ విమర్శలకు దిగారు. వారంలో 70 గంటలు పని చేసే తల్లిదండ్రులు పిల్లల కోసం మూడున్నర గంటల పాటు పుస్తకపఠనానికి కేటాయించగలరా? అని ప్రశ్నించారు. ఈ సూచన వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఉందని కొందరు అన్నారు. నేటి తరం తల్లిదండ్రులు పలు బాధ్యతలతో నిత్యం తీరిక లేకుండా గడుపుతున్నారని కొందరు చెప్పారు. పిల్లలకు క్రమశిక్షణ నేర్పించడమంటే తల్లిదండ్రులు తమ వ్యక్తిగత సమయాన్ని త్యాగం చేయడం కాదని అన్నారు. సమతౌల్యం సాధించడమే ఇక్కడ కీలకమని చెప్పుకొచ్చారు. పిల్లలతో కలిసి పుస్తకాలు చదివే బదులు వారికే పుస్తకాలు కొనిచ్చి చదువుకోమని ప్రోత్సహించాలని అన్నారు.డైవర్స్ తీసుకున్న మహిళ రెండో పెళ్లికి పెట్టిన కండీషన్స్.. జనాలకు షాక్!కెరీర్‌లో ముందుకెళ్లేందుకు వారానికి 70 గంటలు పనిచేయడానికి కూడా వెరవకూడదన్న సూచన చేసి ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి ఇటీవల విమర్శలపాలైన విషయం తెలిసిందే. తాను ఉదయం 6.20కి బయటకెళ్లి రాత్రి 8.30కు వచ్చే వాణ్ణని ఆయన అన్నారు. తన 40 ఏళ్ల కెరీర్‌లో సగటున వారానికి 70 గంటలు పని చేశానని, తొలి నాళ్లల్లో ఏకంగా వారానికి 90 గంటల వరకూ పని చేశానని తెలిపారు. అయితే, వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలంటూ నెటిజన్లు ఆయన సూచనపై విమర్శలు గుప్పించారు.

# సెన్సెక్స్ @ : 83,000




- **స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం సరికొత్త శిఖరాలను అధిరోహించాయి. ఉదయం ట్రేడింగ్ ఆరంభమైనప్పటి నుంచి మధ్యాహ్నం రెండింటి వరకు స్వల్ప లాభాల్లో కొనసాగిన సూచీలు.. ఆఖరి గంటలో కొనుగోళ్ల పోటెత్తడంతో...**
- **మీ వివాహ కలను నెరవేర్చుకోడానికి 40 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న కాకతీయ మ్యారేజెస్ లో ఇప్పుడు ప్రీమియం మెంబర్షిప్ ఉచితం.**
- **ఆఖరి గంటలో కొనుగోళ్లతో సరికొత్త గరిష్ఠాలకు సూచీలు**

**ఇంట్రాడేలో 25,400 పైకి నిఫ్టీ**

- **యెస్ బ్యాంక్‌లో 51% వాటా కోసం బిడ్డర్ల పట్టు**

**ఈక్విటీ మదుపరుల సంపద రూ.6.59 లక్షల కోట్లు జంప్**

ముంబై: స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం సరికొత్త శిఖరాలను అధిరోహించాయి. ఉదయం ట్రేడింగ్ ఆరంభమైనప్పటి నుంచి మధ్యాహ్నం రెండింటి వరకు స్వల్ప లాభాల్లో కొనసాగిన సూచీలు.. ఆఖరి గంటలో కొనుగోళ్ల పోటెత్తడంతో ఉవ్వెత్తున ఎగిశాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,593.03 పాయింట్లు (1.95 శాతం) ఎగబాకి 83,116.19 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డును నమోదు చేసింది. సూచీ 83,000 మైలురాయిని చేరడం ఇదే తొలిసారి. అయితే, సూచీ చివర్లో 1,439.55 పాయింట్ల (1.77 శాతం) వృద్ధితో 82,962.71 వద్ద స్థిరపడింది. సూచీకిది సరికొత్త జీవితకాల గరిష్ఠ ముగింపు కూడా. నిఫ్టీ సైతం ఒక దశలో 514.9 పాయింట్లు (2 శాతం) పెరిగి 25,433.35 వద్ద కొత్త ఇంట్రాడే రికార్డును, చివర్లో 470.45 పాయింట్ల (1.89 శాతం) లాభంతో 25,388.90 వద్ద ఆల్‌టైం గరిష్ఠాన్ని నమోదు చేసింది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్‌తో పాటు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలతో అంతర్జాతీయ మార్కెట్లో ట్రేడింగ్ సెంటిమెంట్ సానుకూలంగా మారింది. దాంతో దేశీయంగానూ ఇన్వెస్టర్లు జోరుగా కొనుగోళ్లకు పాల్పడ్డారు. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల ప్రవాహం కొనసాగడం మన మార్కెట్‌కు మరింత కలిసివచ్చింది. ఆకస్మిక బుల్ ర్యాలీతో ఈక్విటీ మదుపరుల సంపదగా పరిగణించే బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్కరోజే రూ.6.59 లక్షల కోట్లు పెరిగి రూ.467.36 లక్షల కోట్లు (5.57 లక్షల కోట్ల డాలర్లు) దాటింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీలూ పాజిటివ్‌గా ముగిశాయి.భారతీ ఎయిర్‌టెల్ షేరు 4.36 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎన్‌టీపీసీ, ఎం అండ్ ఎం, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు 3 శాతానికి పైగా పుంజుకోగా.. అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎల్ అండ్ టీ, కోటక్ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు 2 శాతానికి పైగా రాణించాయి. బీఎస్ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 1.32 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.79 శాతం లాభపడ్డాయి. అన్ని రంగాల సూచీలూ ఎగిశాయి. మెటల్ అత్యధికంగా 3.05 శాతం పుంజుకోగా.. టెలికాం, పవర్ రెండు శాతానికి పైగా రాణించాయి. ఆటో, యుటిలిటీస్, కమోడిటీస్ సూచీలు 1.99 శాతం వరకు పెరిగాయి.

**● యెస్ బ్యాంక్‌లో 51% వాటా కోసం బిడ్డర్ల పట్టు**

ప్రైవేట్ రంగానికి చెందిన యెస్ బ్యాంక్‌లో వాటా విక్రయ ప్రక్రియ సందిగ్ధ స్థితిలో ఉన్నట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. బ్యాంక్‌లో మెజారిటీ వాటా (51 శాతం) కోసం బిడ్డర్లు పట్టుబడుతున్నారు. కానీ, దేశంలోని ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన యెస్ బ్యాంక్‌లో మెజారిటీ వాటా విక్రయానికి అనుమతిచ్చేందుకు ఆర్‌బీఐ సుముఖంగా లేదని తెలిసింది. ఈ బ్యాంక్‌లో వాటా కొనుగోలుకు జపాన్‌కు చెందిన సుమిటొమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్ఎంబీసీ), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి చెందిన ప్రముఖ బ్యాంక్ ల్లో ఒకటైన ఎమిరేట్స్ ఎన్‌బీడీ పోటీపడుతున్నాయి.ఈ రెండూ విదేశీ సంస్థలు కావడమే ఆర్‌బీఐ విముఖతకు ప్రధాన కారణమని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. దేశీయ బ్యాంక్‌లో విదేశీ సంస్థలు గరిష్ఠంగా 26 శాతం వరకు వాటా కొనుగోలు చేసేందుకు అనుమతి ఉంది. అంతకు మించి వాటా కొనుగోలు చేసిన పక్షంలో, ఆర్‌బీఐ నిర్దేశిత గడువులోగా వాటాను మళ్లీ 26 శాతానికి తగ్గించుకోవాల్సి ఉంటుంది. ఆర్థికంగా దివాలా తీసిన యెస్ బ్యాంక్‌ను రక్షించేందుకు ఎస్‌బీఐ నేతృత్వ కన్సార్షియం 2020లో పెట్టుబడులు పెట్టింది. తద్వారా యెస్ బ్యాంక్‌లో ఎస్‌బీఐకి 24 శాతం వాటా దక్కింది. ప్రస్తుతం బ్యాంక్‌లో ఎస్‌బీఐయే అతిపెద్ద వాటాదారు.

# 4జీ కోసం 5జీ ఫోన్ కొనాలా? బీఎస్ఎన్ఎల్ యూజర్లకు కొత్త సమస్య




ప్రైవేట్ టెలికాం కంపెనీలు చార్జీలు పెంచేయడంతో చాలామంది ప్రభుత్వ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారు. ఇప్పటికే గణనీయంగా యూజర్లు ఇతర కంపెనీల నుంచి బీఎస్ఎన్ఎల్‌లో చేరారువినియోగదారుల డిమాండ్‌కు తగ్గట్టుగానే ఈ ప్రభుత్వ టెలికాం కంపెనీ 4జీ సేవలను విస్తృతం చేస్తోంది. అయితే బీఎస్ఎన్ఎల్ యూజర్లకు కొత్త సమస్య వచ్చింది. అదేంటంటే..4జీ రోల్‌అవుట్ కోసం ఉపయోగిస్తున్న ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ల కారణంగా, బీఎస్ఎన్ఎల్ కస్టమర్‌లు 4జీ సేవలను ఉపయోగించడానికి 5జీ-అనుకూల ఫోన్‌ను కొనుగోలు చేయాల్సి రావచ్చు. సేవలను అందించేందుకు బీఎస్ఎన్ఎల్ 2,100అనే రెండు ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లను ఉపయోగిస్తోంది. వీటిలో 700 బ్యాండ్ సాధారణంగా 5జీ సేవలకు సంబంధించిదైనా బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలకు కూడా వినియోగిస్తోంది.ఇతర టెలికాం ఆపరేట్లకు ఇచ్చినట్లే ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్‌కి కూడా 700 బ్యాండ్‌ని కేటాయించింది. అయితే జియో వంటి వాణిజ్య ఆపరేటర్‌లు తమ స్వంత 5జీ నెట్‌వర్క్ కోసం దీనిని ఇంకా ఉపయోగించడం లేదు. ఈ బ్యాండ్ 5జీ సేవల కోసం ఇంకా పూర్తిగా స్థాపితం కాలేదు.దీంతో 2,100 ఫ్రీక్వెన్సీ మాత్రమే సరిపోదన్న ఉద్దేశంతో బీఎస్ఎన్ఎల్ 700 బ్యాండ్‌ని కూడా 4జీ సేవలు అందించడానికి ఉపయోగిస్తోంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332